# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 84 మంగళవారం 23-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం


తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# కోలివింగ్ హాస్టల్లో కొత్త దందా..




హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని కో లివింగ్ హాస్టల్స్ ఇప్పుడు మత్తు పదార్థాల విక్రయాలకు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. రాయదుర్గం అంజయ్య నగర్‌లోని ఒక ప్రముఖ హాస్టల్లో పోలీసులు జరిపిన దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. అధిక జీతాలు తీసుకునే సాఫ్ట్ వేర్ ఉద్యోగులే లక్ష్యంగా ఈ దందా సాగుతోంది. ఆర్థిక స్తోమత ఎక్కువగా ఉండటంతో మత్తు కోసం వారు ఎంతైనా ఖర్చు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇద్దరు విక్రయదారులతో పాటు డ్రగ్స్ వాడుతున్న ముగ్గురు ఐటీ ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా నిఘా పెంచి.. హాస్టల్ యజమానులకు కఠిన హెచ్చరికలు జారీ చేస్తోంది. హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్ ఇప్పుడు మాదకద్రవ్యాల మాఫియాకు అడ్డాగా మారుతోంది. ముఖ్యంగా రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో వెలుస్తున్న విలాసవంతమైన కో లివింగ్ వసతి గృహాలు నేరాలకు కేంద్రీకృతమవుతున్నాయి. సమాచార సాంకేతిక రంగంలో పనిచేస్తూ భారీ జీతాలు తీసుకునే యువతను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగుతుండటం కలకలం రేపుతోంది. తాజాగా రాయదుర్గం పరిధిలో జరిగిన దాడులు ఈ చీకటి వ్యాపారాన్ని మరోసారి బయటపెట్టాయి.రాయదుర్గం అంజయ్య నగర్‌లోని కో లివ్ గెర్నట్ పీజీ హాస్టల్లో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయని అందిన సమాచారంతో స్పెషల్ ఆపరేషన్ టీమ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వంశీ దిలీప్, బాల ప్రకాష్ అనే ఇద్దరు డ్రగ్ పెడ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు మత్తు పదార్థాలు వినియోగిస్తున్న మణికంఠ, రోహిత్, తరుణ్ అనే ముగ్గురు సాఫ్ట్ వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్ రకం గంజాయి, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. మాదకద్రవ్యాల సరఫరాదారులు తెలివిగా సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేసే వారిని ఎంచుకోవడానికి బలమైన కారణాలు ఉన్నాయి. ఈ రంగంలో పనిచేసే వారికి జీతాలు ఎక్కువగా ఉండటంతో.. ఖరీదైన డ్రగ్స్ కొనుగోలు చేయడానికి వారు వెనకాడటం లేదు. ఒక్కో గ్రాము వేల రూపాయలు ఉన్నా కొనేందుకు సిద్ధపడుతున్నారు.కో లివింగ్ హాస్టల్స్ లో ఉండే స్వేచ్ఛ, ఎవరికీ తెలియకుండా డ్రగ్స్ తీసుకునేందుకు వీలు కల్పిస్తోంది. పని ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం లేదా విలాసం కోసం యువత ఈ మత్తు ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ బలహీనతనే పెడ్లర్లు తమ పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. ఈ పెరుగుతున్న మత్తు సంస్కృతిని అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి..ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంక్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: – డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం ఉవిచట్టపరమైన చర్యలునూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు ఉ యువత, తల్లిదండ్రులకు సూచనలుజిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# రాత్రిపూట బయట తిరగవద్దు



- బాలాపూర్ పోలీసులు హెచ్చరిక...
- పిల్లల కదలికలపై నిఘా ఉంచాలి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం: – అత్యవసరమైతే తప్ప అర్థరాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావద్దని బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, డిసిపి మహేశ్వరం నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, ఏసిపి మహేశ్వరం జానకి రెడ్డి పర్యవేక్షణలోవరుస హత్యల నేపథ్యంలో బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో 40 మంది పోలీసులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృతంగా పెట్రోలింగ్ చేపట్టారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావద్దని ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనుమానితులపై నిఘా ఉంచామని, భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని ఆయన వెల్లడించారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల కదలికల పై నిఘా ఉంచాలి, వారు చెడు అలవాట్ల బారిన పడకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలి. వారి పిల్లలకు ఏమైనా కౌన్సిలింగ్ అవసరం అయితే లోకల్ పోలీసు స్టేషన్ లో సంప్రదించగలరని తెలిపారువ్యాపార సంస్థలు నిర్దేశించిన సమయంలో రాత్రి వేళల్లో షాపులు మూసివేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల కు సహకారం అందించాలని ఆయన సూచించారు



# బాలికల భవిష్యత్తుకు వెలుగు రేఖ ఎస్ఓ దుర్గం పవిత్ర



కౌటాల మండల కేంద్రంలో ఆదర్శంగా నిలుస్తున్న కేజీబీవీ...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (క్రైమ్ కౌంటర్ )డిసెంబర్ 20కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికల విద్యలో నూతన దిశను చూపిస్తూ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా ఈ విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గం పవిత్ర సేవలు విద్యార్థినులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ వర్గాల మన్ననలను పొందుతున్నాయి.గ్రామీణ, వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా ఎస్ఓ దుర్గం పవిత్ర కృషి ప్రశంసనీయం.బాలికలు కేవలం చదువులోనే కాకుండా జీవిత నైపుణ్యాలు, స్వీయ రక్షణ ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి అంశాల్లోనూ ముందుకు రావాలని ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.బాలికల విద్యే సమాజ భవిష్యత్తు ఆచరణలో చూపిస్తున్న ఎస్ఓ దుర్గం పవిత్ర బాలిక చదువుకుంటే ఒక కుటుంబమే కాదు ఒక సమాజమే మారుతుంది అనే భావనను ఆచరణలో చూపిస్తున్నారు దుర్గం పవిత్ర. విద్యార్థినులతో నిత్యం మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని, మానసిక ధైర్యం నింపడం, చదువుపై ఆసక్తి పెంచడం ఆమె ప్రత్యేకతగా నిలుస్తోంది.క్రమశిక్షణ, భద్రతకు ప్రాధాన్యం విద్యాలయంలో బాలికల భద్రత, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే వాతావరణాన్ని ఎస్ఓ దుర్గం పవిత్ర రూపొందించారు.ప్రతిభకు ప్రోత్సాహం ఆత్మవిశ్వాసానికి బలం చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రసంగ పోటీలు, చిత్రలేఖనం, వంటీ కార్యక్రమాల ద్వారా బాలికల ప్రతిభను వెలికితీయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు.మేము చేయగలము" అనే ఆత్మవిశ్వాసం బాలికల్లో నాటుతున్నారు. తల్లిదండ్రులు,అభినందనలు ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలపై తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలికలను సురక్షితంగా,బాధ్యతతో తీర్చిదిద్దుతున్నారని, కౌటాల మండలానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గర్వకారణంగా మారిందని పేర్కొంటున్నారు.బాలికల కలలకు బాటలు వేసే విద్యాలయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నేడు బాలికల విద్యకు ఆదర్శంగా నిలుస్తోంది.ఈ ప్రయాణంలో ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...
- కల్వకుర్తి ఎంబి చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న క్రైస్తవులు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి :– సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా సెమి క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు...

క్రీస్తు జననం గురించి నాటికను ప్రదర్శించి. అనంతరం చక్కటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున క్రైస్తవులు సంఘస్తులు తదితరు పాల్గొనడం జరిగింది.





# 10000/- రూపాయలు ఆర్థిక సహాయం

- బాధితుల కుటుంబాలకు పరామర్శించి,10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందిచిన....
- పుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి మండలం :-మార్చాల గ్రామానికి చెందిన కొత్తోల్ల బాలరాం, అనారోగ్యం తో చనిపోయారు. అదేవిధంగా నకినమోని రాములు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాలకు పరామర్శించి,5000/- చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులులో తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ప్రజలకు గొప్ప వరంలా





సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు...క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మాడుగుల: - మాడుగుల పట్టణ కేంద్రంలో...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఏర్పాటు చేసిన (నాల్గవ)ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి.ముఖ్య అతిథులుగా హాజరైన..అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి మరియు.ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.తొమ్మిది రోజుల పాటు మాడుగుల పట్టణ కేంద్రం,శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో నిర్విరామంగాకొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను ఉద్దేశించి.గౌ.సూదిని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడంఅత్యంత అభినందనీయమని,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలుసమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,ప్రత్యేకంగాగ్రామీణ ప్రాంత ప్రజలకుఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని,కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని,అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికేవెల్దండ,ఆమనగల్,కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని,మన మాడుగుల మండలంలో వారు నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని,ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చిఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా,200 మందివరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని,పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చికంటి పరీక్షలు చేయించుకుంటున్నారని,నిరుపేదలు,వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి తో పాటు,ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ,మాడుగుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, తో పాటు ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, మరియు సభ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మితో లాభాల్లోకి ఆర్టీసీ



- మహాలక్ష్ముల ప్రయాణానికి ప్రత్యేక కార్డులు...
- పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్వ, వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు...
- విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు బుక్స్, యూనిఫామ్స్, షూస్...
- రజక, నాయి బ్రాహ్మణ కులవృత్తుల ఉచిత విద్యుత్ బిల్లుల విడుదల...

(ఉప ఉఖ్యమంత్రి భట్టి విక్రమార్క)

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: - మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదే విధంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ హాస్టళ్లలోని నిరుపేద విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కాస్మోటిక్, మెస్ చార్జీల బిల్లులను చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం నాడు ప్రజాభవన్ లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర జాయింట్ ట్రాన్స్ పోర్ట్ అధికారులు, ఎంజెపి కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసి బలోపేతం చేసేందుకు, కార్మికులను ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి కీలకమైన చర్యలను తీసుకుంటోందని అన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డలకు బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లభాల్లోకి వచ్చిందని అన్నారు. అంతేగాక మహిళా సంఘాల నుంచి రుణాలు తీసుకోవడంతో పాటుగా, ప్రభుత్వం అందించిన సహాకారంతో సంస్థకు కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అంతేకాక బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ ల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం సహకారం అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటుగా సంస్థ స్వతహాగా నూతనంగా ఆదాయా మార్గాలను అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఆర్టీసీ లో మహాలక్ష్మీ పథకం కింద ఇప్పటి వరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు జరగాయి. మహాలక్ష్మీ పథకం వల్ల మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో పీఎఫ్ బకాయిలు రూ. 1400 కోట్లు ఉండగా.. ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ. 660 కోట్లకు తగ్గించినట్లు ఆయన చెప్పారు. అలాగే సీసీఎస్ బకాయిలు గతంలో రూ.600 కోట్లు ఉండగా ప్రజాప్రభుత్వం వచ్చాక.. రూ.373 కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం సెంట్రల్ ఫర్ గుడ్ గుడ్ గవర్నెస్ తో ఒప్పందం చేసుకొని ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని అధికారులను బట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ కార్డులు తెలంగాణలోని ప్రతి మహిళకు చేరాలని అధికారులకు ఆయన సూచించారు.ఆర్టీసీలో పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ లో 2800 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని వీటికి చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్ వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్, షూస్ పంపిణీ చేయాలని అందుకు సంబధించిన నిధులు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశించారు. నాయి బ్రాహ్మణ, రజకకుల సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తుకు సంబంధించిన బకాయిలు లేకుండా చూస్తూ నెల వారిగా ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.ప్రజాప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఒకేసారి వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసిందని చెప్పారు. గతంలో ఎంజేపిలో 327 గురుకులాలకు కేవలం 26 గురుకులాలకు మాత్రమే సొంత భవనాలున్నాయని చెప్పారు. ప్రజాప్రభుత్వం వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు కార్పొరేట్ తరహాలో భవనాలను నిర్మిస్తోందని అన్నారు. గురుకులాల స్కూల్ అద్దె కోసం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల కోసం రూ.152 కోట్లు విడుదల చేశారని చెప్పారు. గీత వృత్తిదారుల రక్షణకు ఇప్పటి వరకు 30 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా.. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల నియామకాలకు అనుమతి ఆర్థిక శాఖ నుంచి అనుమతి ఇవ్వాలన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా మార్చ్ 2026 వరకు 3233 కండక్టర్ పోస్టులు అవసరం ఉండగా తాత్కాలికంగా నియామకాలు జరపడంతో పాటు 50 శాతం రెగ్యులర్ నియామకాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. వాటితో పాటు చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పోస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. అంతేకాక డ్రైవింగ్ లైసెన్స్ ల జారిలో ఉన్న ఇబ్బందులు తేలెత్తకుండా యూజర్ ఛార్జీలకు అనుమతి ఇవ్వాలని కోరారు. రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచడానికి కొత్త వాహనాలకు అనుమతి ఇవ్వాలని ,టాక్స్ కలెక్షన్ కోసం ట్యాబ్ లు మంజూరు చేయాలని కోరారు.

# చిరు- శ్రీకాంత్ ఓదెల మూవీ అప్‌డేట్..



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రంలో బిజీగా ఉండగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ ఇద్దరి కాంబోపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిరంజీవి ఉ శ్రీకాంత్ ఓదెల సినిమా 2026 సంవత్సరం ప్రథమార్థం తర్వాత సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని నిర్మాత సుధాకర్ చెరుకూరి వెల్లడించారు. ఈ చిత్రంలో చిరంజీవిని పూర్తిగా కొత్త షేడ్‌లో ప్రెజెంట్ చేయనున్నారని తెలిపారు. సమయం తీసుకున్నా, క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని నిర్మాత మాటల్లో స్పష్టత కనిపించింది.

# టైటిల్ సాంగ్ వీడియోను ఘనంగా విడుదల



జూబ్లీహిల్స్ ఎంఎల్ ఏ నవీన్ యాదవ్ చేతుల మీదుగా 'అప్నీ హద్ సే' (Apni Haddse) టైటిల్ సాంగ్ వీడియోను ఘనంగా విడుదల చేశారు.

ప్రసాద్ ల్యాబ్స్‌లో 'అప్నీ హద్ సే' సాంగ్ లాంచ్.. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ (జుబ్లీహిల్స్)మహమ్మద్ నజీర్, రిఫత్ రజూర్ జంటగా నటించిన మెలోడియస్ మ్యూజిక్ వీడియో 'అప్నీ హద్ సే' హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సినీ ప్రముఖుల మధ్య ఘనంగా విడుదలైంది.ఈ వేడుకకు జుబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువ ప్రతిభను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, సౌత్ లో హిందీ సినిమా చేయటం చాలా మంచి పరిణామం ఈ సినిమా మరియు వీడియో సాంగ్ మంచి విజయం సాధించాలని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

సాంగ్ విశేషాలు:

నటీనటులు: ఈ మ్యూజిక్ వీడియోలో మహమ్మద్ నజీర్ హీరోగా నటించగా, రిఫత్ రజూర్ హీరోయిన్‌గా మెరిశారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సాంగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గానం: బాలీవుడ్ ప్రముఖ గాయకుడు, 'ప్రియతమా' (మజిలీ) వంటి సూపర్ హిట్ సాంగ్స్ పాడిన అభయ్ జోధ్‌పుర్కర్ తన గాత్రంతో ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. సినిమా మేకింగ్: అత్యున్నత నిర్మాణ విలువలతో, కళ్లకు రిచ్‌గా అనిపించే విజువల్స్‌తో ఈ వీడియో సాంగ్‌ను రూపొందించారు.హీరో మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ.. "మా 'అప్నీ హద్ సే' సాంగ్ లాంచ్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి మరియు అతిథులకు ధన్యవాదాలు. అభయ్ జోధ్‌పుర్కర్ వంటి గొప్ప సింగర్ మా పాట పాడటం మాకు గర్వకారణం. ప్రేక్షకులకు ఈ పాట కచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిత్ర బృందం, సినీ ప్రముఖులు మరియు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కెమెరా :-ఉదయ్ శంకర్
మ్యూజిక్ :-షారుఖ్ షేక్
ఎడిటర్ :-జమీర్ షేక్
సింగర్ :-అభయ్ జోధపూర్కర్
డైరెక్షన్ మరియు కొరియోగ్రఫీ : -హరి తాటి పల్లి.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన కంటి శస్త్ర చికిత్సలను...



ఉచితంగా అందిస్తున్న "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి " సేవలు అభినందనీయం..క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మాడుగుల: - సోమవారం రెండవరోజు కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన మాడుగుల మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి మరియు మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి.రెండవ రోజు 450 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా 295 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ.19మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకి ఎంపిక.227 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ సోమవారం కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన,మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి మరియు మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి గార్లు క్యాంప్ సేవలను ఉద్దేశించి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అందుబాటులో..మాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లోప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స శిభిరం సేవలు నిజంగా అభినందనీయం అని,"ప్రజారోగ్యం పట్ల ఉన్న బాధ్యతతో, పేద ప్రజలకు అందుబాటులో లేని ఖరీదైన కంటి శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప విషయమని,నిరుపేదలకు చాలా రకాల సేవలను వ్యక్తిగతంగా ముందుకు వచ్చి చేపడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ఇలాంటి సేవలు ఇంక పెద్ద ఎత్తున కొనసాగిస్తూ సుంకిరెడ్డి గారు గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని తెలుపుతూ, ఈ శిబిరానికి వృద్ధులు, మహిళలు,రైతులు పెద్ద సంఖ్యలో వినియోగించుకుంటున్నారని,ఇక్కడ ఉచిత కంటి పరీక్షలతో పాటు,ఉచిత కంటి అద్దాల పంపిణీ మరియు కంటి శుక్లాల గల వారికి ఖరీదైన వైద్యం కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని,మాడుగుల మండలంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు, సోమవారం క్యాంప్ ను ఉద్దేశించి మాడుగుల ఐక్యత ఇంచార్జ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిభిరాన్నిదాదాపుగా 750 మందికి పైగా సందర్శించగా,516 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా,వీరిలో 356 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని,19 మందికి పైగా కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక అయ్యారని తెలుపుతూ,ఈ శిభిరం సేవలు ఇంకా ఏడు రోజుల పాటు కొనసాగనున్నాయని,పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ కూడా ఈ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి,అభ్యుదయ భారత్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి తో పాటు నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్,ఉపసర్పంచ్ సూదిని శరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,వార్డు మెంబర్ మిద్దె రాములు,పరమేశ్, సీనియర్ నాయకులు మస్కా విష్ణు, గౌని అరవింద్ గౌడ్,విజయ్ మయూరి లతో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో ప్రథమ పౌరుడిగా బాధ్యతలు నిర్వహించాలి.



అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తూ గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడాలి. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 21 ( గురునాథం జిల్లా బ్యూరో )కోదాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను కోదాడ పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,గెలిచిన వారికి అభినందనలు తెలుపుతూ ఓడిపోయిన వారికి పార్టీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుంచి 30 ఇందిరా మిల్లులు మంజూరు చేసేందుకు అర్హుల జాబితా తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపునిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులుజరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులుప్రారంభమవుతాయనిఅన్నారు.పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతోరహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు.మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిప్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనులు జరుగుతున్నాయని, శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లునిర్మించామని,రెడ్లకుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని ఇలాంటి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించకూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు.కోదాడనియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,నేను నిరంతరం కృషి చేస్తున్నామని 2023 డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి సెలవులు తీసుకోకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలో అలా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని మీరు గర్వించేలా మీ ఉత్తమన్న నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే ఐదేళ్లు కూడా మన ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఈ ఎనిమిదేండ్లు కోదాడ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చీపునుంతల గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన...




గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: – సోమవారం నాడు చీపునుంతల గ్రామ సర్పంచ్ గా. గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్

కర్ల రాజేష్ బాడిని రీపోస్టుమార్టం చేయాలని డిమాండ్

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు డిసెంబర్ 22 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా వాదన నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, హుజూర్నగర్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మీద శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కర్ల రాజేష్ పై చిత్ర హింసలకు పాల్పడి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులు అందర్నీ మీద అత్యా నేరం మోపి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి అదేవిధంగా వారిని సస్పెండ్ చేయాలి. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు సిద్దెల శ్రీను, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణ మూర్తి, అమరారపు వెంకటి, గజ్జి ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు డిసెంబర్ 22 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదండ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు వంటగదిలో పొగ లేని స్వచ్ఛమైన ఇంధనం అందించాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధానమంత్రి 2016లో ప్రారంభించిన ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమం ఎన్డీఏ 3.0 లో భాగంగా మొదట విడత పంపిణీ కార్యక్రమం చిలుకూరు మండలంలో బలహీన వర్గాలకు, దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చిలుకూరు గ్రామంలో కనెక్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండా శ్రీను, మండలం ఉపాధ్యక్షులు వన్నపురం సతీష్, మొక్క భాగ్య రేఖ, ఎల్లయ్య, మండల నాయకులు,రేపాల ఉపేందర్, శ్రీ విష్ణు భారత్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ కొల్లు శ్రీనివాస్, సిబ్బంది మన్యం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన....




వెల్దండా మండలం:-రాఘయిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సామ. వెంకటయ్య ని,ఉప సర్పంచ్ మెండే.కొండల్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన....

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి వెల్దండ: – సోమవారంవెల్దండా మండలం:-రాఘయిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం సందర్భంగాసామ. వెంకటయ్య ని,ఉప సర్పంచ్ మెండే.కొండల్ ని సన్మానించి శుభాకాంక్షలుతెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి . తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండా మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్,నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, తలకొండపల్లి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు దుస్తుల పంపిణీ ఎంపీ డాక్టర్ మల్లు రవి. వారి సతీమణి బన్నీ దేవి ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి , క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్లకు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి బన్సీ దేవి దంపతులు సమకూర్చిన నూతన వస్త్రాలను, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పాస్టర్లకు పంపిణీ చేశారు. స్థానిక సి బి ఎం కాలేజీ లో నీ తేజోమయ స్వస్థత శాల మందిరంలో పాస్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి బన్సీ దేవి దంపతులు సమకూర్చిన నూతన దుస్తులను వందమంది పాస్టర్ల దంపతులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏసుక్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరికీ ప్రేమ ఆప్యాయతను నేర్పించాలని. ఎదుటివారిని ప్రేమించే గుణం మనలో ఉండాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్, పాస్టర్స్ పాల్ జోసెఫ్ జయరాజు, తదితరులు పాల్గొన్నారు.




## చిలుకూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు పుల్లమ్మ / నాగయ్య





ఉప సర్పంచ్ గా బెల్లంకొండ నాగయ్యక్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు డిసెంబర్ 22 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో ఈరోజు జరిగినటువంటి కార్యక్రమంలో భాగంగా చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయం దగ్గర నుండి భారీ ర్యాలీతో కూటమి అభ్యర్థుల గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు బారులు తీరారు. టిడిపి, బీఆర్ఎస్, బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని కొల్లు పుల్లమ్మ/ నాగయ్య ను 573 ఓట్ల మెజార్టీతో చిలుకూరు గ్రామ ప్రజలు కొత్త దానాన్ని కోరుకున్నారు . గత 60, సంవత్సరాల చరిత్రను కూటమి అభ్యర్థులు తిరగరాశారు. అదేవిధంగా చిలుకూరు గ్రామంలో 14 వార్డు సభ్యులు ఉండగా 12 కూటమి అభ్యర్థులు గెలుపొందినారు . మిగిలిన రెండు వార్డ్ సభ్యులు సిపిఐ గెలుచుకుంది. ఈరోజు జరిగినటువంటి కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, మరియు గ్రామ కార్యదర్శి, అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన కలకొండ గ్రామ సర్పంచ్




నకేరకంటి లక్ష్మమ్మ. బుచ్చమయ్య..

సర్పంచ్ గా గెలవడానికి కారణమైనచింతపల్లి వెంకటయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్.నకేరకంటి లక్ష్మమ్మ. బుచ్చమయ్య...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడుగుల కలకొండ :-- రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామ పంచాయతీ నందు ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు నకేరకంటి లక్ష్మమ్మ. బుచ్చమయ్య సోమవారం నాడు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తమ గెలుపుకు కారణమైన జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ వారు మర్యాదపూర్వకంగా కలిసి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి వారిని శాల్వాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయి గ్రామపంచాయతీ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తొగర్రాయి. డిసెంబర్ 22 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా తొగర్రాయి పంచాయతీ మూడో వార్డు అభ్యర్థిగా పోటీ చేసి విజేతగా నిలిచిన పోతురాజు పుణ్యవతి ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం వారు మాట్లాడుతూ, తొగరాయి గ్రామపంచాయతీ మూడవ వార్డు నాయకులు కన్నెబోయిన తిరుమల రావు, గుండెబోయిన రామారావు, మునగ మల్లయ్య, అమరబోయిన ఉపేందర్, బాలె బోయిన కార్తీక్ మరియు మూడవ వార్డులో గల మహిళా సోదరీమణులు, కార్యకర్తలు, అభిమానులు, నన్ను వారి తోబుట్టుగా ఆశీర్వదించి, నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన వారికి ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తూ, మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామం మరియు వార్డ్ అభివృద్ధికి నా సాయిశక్తితో ప్రయత్నం చేసి వార్డుల్లో గల ప్రజలకు ఏమేమి అవసరం ఉన్నాయో తెలుసుకుని, నిత్యం వార్డులో తిరుగుతూ వారికి కావలసిన వనరులు సమకూరుస్తూ, గ్రామ సర్పంచ్ తో సమన్వయతో మెలిగి వార్డు కావలసిన నిధులను సమకూర్చి వార్డ్ అభివృద్ధికి తోడ్పడుతానని, మీరు కూడా సహాయ సహకారాలు అందిస్తారని, మీ యొక్క సలహా సూచనలతో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని, ఇప్పుడు ఆశీర్వదించినట్లే ముందు, ముందు కూడా మీ యొక్క ఆశీర్వాదం అవసరమని, మరోసారి మీకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను అని వారన్నారు.

## గరిడేపల్లి నూతన ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ సన్మానం



(గరిడేపల్లి డిసెంబర్ 22 క్రైమ్ కౌంటర్ న్యూస్) గరిడేపల్లి గ్రామ 2025 స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో సర్పంచ్ గా 6,7,8 వార్డ్ మెంబర్లుగా పోటీ చేసిన గౌరవ అభ్యర్థులకు గరిడేపల్లి అంబేద్కర్ నగర్ లిజై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మానం నిర్వహించడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరికి, కన్నతల్లి లాంటి సొంత ఊరికి, సేవ చేసుకునే అదృష్టాన్ని, అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని వినియోగించుకొనుటకు 2025 స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పోటీ చేసినటువంటి అభ్యర్థులు అందరూ మంచి ఆలోచనతో, ఎలక్షన్స్ లో పోటీ చేసి వారి యొక్క గుర్తింపు చాటుకోవడం జరిగింది. వారందరికీ సొంత ఊరి పై ఉన్న ప్రేమని అభినందిస్తూ, వారిని గౌరవించుకుంటూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, ప్రతి ఒక్కరూ సొంత ఊరును అభివృద్ధి చేసుకోవాలని రాత్రి పగలు అహర్నిశలు చాలా కష్టపడ్డారు, కానీ ఆటలో ఎలాగైతే ఒక్కరే గెలిచినట్టు, ఎలక్షన్స్ లో కూడా కొంతమంది మాత్రమే గెలుస్తారని, కావున ఓడిన వాళ్ళు బాధపడకుండా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమిని మించిన గురువు ఉండదని ఎప్పుడూ కూడా ప్రజా సేవ చేయుటకు ముందు ఉండాలని, గెలిచిన ప్రజాప్రతినిధులు అదొక బాధ్యతగా భావించి మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని కోరుకుంటూ, సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ సమానంగా అందించాలని,గరిడేపల్లి గ్రామానికి సంబంధించిన అందరం కూడా అన్నదమ్ముల వలే కలిసి ఉండాలని కోరుకుంటూన్నామని జై భీమ్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరిని కోరుకోవడం జరిగింది. సన్మానం స్వీకరించినటి వారు కూడా పెద్దమనసుతో జై భీమ్ కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.

## శోభిత - సమంతతో అక్కినేని నాగ చైతన్య..



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ఇటీవలే తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేట్ చేసుకున్నారు. శోభితకి ఓ సోదరి ఉందనే సంగతి చాలామందికి తెలిసే ఉంటుంది. లేటెస్టుగా చైతన్య తన భార్య శోభిత, మరదలితో కలిసి కనిపించారు. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సెలబ్రిటీల ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టడం కామనే అయినప్పటికీ.. ఈ పిక్ మాత్రం ఒక ప్రత్యేకమైన కారణంతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సెలబ్రిటీ కపుల్ తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీని సెలబ్రేట్ చేసుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో ఈ జంటకు సంబంధించిన ప్రతి చిన్న విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే వచ్చింది. తాజాగా శోభిత, ఆమె సోదరిలతో చైతూ కలిసి ఉన్న ఓ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. ఇది అక్కినేని అభిమానుల్లోనే కాకుండా, సాధారణ నెటిజన్లలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం వెనకున్న కారణం తెలిస్తే, ఎవరైనా ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేయకమానరు. సెలబ్రిటీల ఫ్యామిలీ ఫోటోలు వైరల్ కావడం చాలా కామన్. ఇప్పుడు నాగచైతన్య తన భార్య, ఆమె సోదరితో కలిసి దిగిన పిక్ కూడా అలానే వైరల్ అవుతోంది. కాకపోతే ఇక్కడ శోభిత సిస్టర్ పేరు 'సమంత' కావడమే నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అవును.. మీరు చదివింది నిజమే. చైతన్య మరదలి పేరు సమంత ధూళిపాళ. ఆమె వృత్తిరీత్యా డాక్టర్ అని తెలుస్తోంది. చై - శోభిత పెళ్లి వేడుకలలోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాకతాళీయంగా చైతన్య మాజీ భార్య పేరు, రెండో భార్య సోదరి పేరు ఒకటే కావడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. 'ఏమాయ చేశావే' సినిమాలో తొలిసారిగా కలిసి నటించిన నాగ చైతన్య, సమంత రూత్ ప్రభు.. కొన్నాళ్లపాటు ప్రేమించుకొని, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. అయితే వ్యక్తిగత కారణాలతో నాలుగేళ్లు తిరక్కుండానే వీరిద్దరూ విడిపోయారు. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. చైతన్య రెండేళ్ల తర్వాత నటి శోభిత ధూళిపాళతో ప్రేమలో పడి, వివాహం చేసుకున్నారు. 2024 డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్ లో వీరి పెళ్లి గ్రాండ్ గా జరిగింది. ఇటీవలే ఈ జంట తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీని సింపుల్‌గా జరుపుకున్నారు.

## హైదరాబాద్‌లో సమంతకు చేదు అనుభవం!

ఇటీవల సెలబ్రిటీలపై అభిమానాన్ని హద్దులు దాటి చూపుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో నటి సమంత రూత్ ప్రభుకు చేదు అనుభవం ఎదురైంది. షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం కారులోకి వెళ్లే సమయంలో అభిమానులు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో తోపులాట జరిగింది. సెల్ఫీల కోసం ఎగబడటంతో ఆమె తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతకు ముందు నటి నిధి అగర్వాల్ కూడా లులు మాల్ ఈవెంట్‌లో ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. వరుస ఘటనలపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సెలబ్రిటీల భద్రతపై నిర్వాహకులు మరింత బాధ్యతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలి కాలంలో సెలబ్రిటీలపై అభిమానాన్ని వ్యక్తం చేసే తీరుపై తీవ్ర చర్చ జరుగుతోంది. అభిమానం పేరుతో కొందరు హద్దులు దాటి ప్రవర్తించడం వల్ల ప్రముఖ తారలు పబ్లిక్ ఈవెంట్లలో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తాజాగా అగ్ర కథానాయిక సమంతకు హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. అంతకు ముందు నటి నిధి అగర్వాల్‌కు కూడా ఇదే తరహా ఘటన చోటు చేసుకోవడంతో, అభిమానుల ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చెక్‌పోస్ట్ ప్రాంతంలో సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవానికి సమంత హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులతో పాటు సమంత అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సమంత బయటకు వచ్చి తన కారు వద్దకు వెళ్తుండగా ఒక్కసారిగా జనం ఆమెను చుట్టుముట్టారు. సెల్ఫీల కోసం ఎగబడడంతో అక్కడ తోపులాట వాతావరణం నెలకొంది. కొందరు అత్యుత్సాహంతో సమంత ముఖానికి దగ్గరగా ఫోన్లు పెట్టి ఇబ్బంది పెట్టారు. రద్దీ అదుపు తప్పడంతో ఆమె కారు వరకు వెళ్లడం కూడా కష్టంగా మారింది. వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఎంతో కష్టపడి సమంతను జనాల నుంచి తప్పించి కారు ఎక్కించారు. ఈ గందరగోళం మధ్యన కూడా సమంత సహనం కోల్పోకుండా చిరునవ్వుతోనే అక్కడి నుంచి వెళ్లడం పలువురిని ఆకట్టుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## సన్ ఆఫ్, కాంచన 4..



ఉత్తర భారతం నుంచి దక్షిణాది సినీ పరిశ్రమకు వచ్చిన నటి మీరా రాజ్ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 'సన్ ఆఫ్' సినిమాతో ఆమె తెలుగు తెరపైకి ఎంట్రీ ఇస్తుండగా, ఈ మూవీకి ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సాయి సింహాద్రి హీరోగా నటించిన ఈ చిత్రంలో మీరా రాజ్ స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరోవైపు పాన్ ఇండియా చిత్రం 'కాంచన 4'లో రాఘవ లారెన్స్ దర్శకత్వంలో కీలక పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు బిగ్ బ్రేక్‌గా మారింది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com